జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

జీవ వ్యర్థజలాల శుద్ధిలో కొత్త పద్ధతులను నేర్చుకోవాలి

నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: జీవ వ్యర్థజలాల శుద్ధిలో కొత్త పద్ధతులను నేర్చుకోవాలని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. నిట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో వరంగల్ నిట్ ఐఐటీ ఖరగ్‌పూర్ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంతో కలిసి 'అడ్వాన్స్ సెస్ ఇన్ బయోలాజికల్ వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై స్కీం ఫర్ ప్రమోషన్ ఆఫ్ అకాడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ (స్పార్క్) ఈనెల 28వ తేదీ వరకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా కెనడాలోని మెక్‌గిల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ విజయరాఘవన్ 'ప్రపంచ ఆహార భద్రత, సుస్థిరత కోసం నీరు-ఆహారం-శక్తి' అనే అంశంపై ప్రసంగించారు. డాక్టర్ సూరజ్‌భాన్ సేవాదా, సమన్వయకర్త వర్క్‌షాప్ అవలోకనాన్ని అందించారు. 'వ్యర్థాల నిర్వహణలో మున్సిపాలిటీల పాత్ర' అనే అంశంపై కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పీవీ రావు ప్రసంగించారు. ప్రొఫెసర్ సోనావానే శిరీష్ హరి (డీన్ ఆర్ అండ్ సీ) మురుగునీటి శుద్ధికోసం కొత్త పద్ధతుల అవసరాలపై మాట్లాడారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.రామరాజు బయోటెక్నాలజీ విభాగం స్థూలదృష్టిని ప్రదర్శించారు. వర్క్‌షాప్ కార్డినేటర్లు ప్రొఫెసర్ సూరజ్‌భాన్ సెవ్దా, ప్రొఫెసర్ పీవీ రావు మాట్లాడుతూ 21గంటల థియరీ లెక్చర్లు, 9గంటల ప్రయోగశాల ఉంటాయని, దేశవ్యాప్తంగా 90 మంది రీసెర్చ్ స్కాలర్లు ఫ్యాకల్టీ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన ప్రొఫెసర్ ఎంఎం ఘంగ్రేకర్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏకీకరణ వేదిక నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా ప్రకటించాలని వరంగల్, హనుమకొండ జిల్లాల ఏకీకరణ వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పింగిలి సంపత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కాకతీయులు వరంగల్ నగరాన్ని రాజధానిగా చేసుకొని ప్రస్తుత తెలుగు రాష్ట్రాల ప్రాంతాలను పరిపాలించారని, ఆ తర్వాత నైజాములు 300 ఏళ్లపాటు పాలించి వరంగల్ సుభా ప్రాంతాన్ని హైదరాబాద్ సంస్థానంలో ముఖ్యనగరంగా ఆదరించారని గుర్తుచేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పార్టీలకతీతంగా వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోండ్ర నర్సింగరావు, డాక్టర్ మంద వీరస్వామి పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే యువజనోత్సవాలు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- జేఎన్ఎస్‌లో ఉత్సాహంగా యువజనోత్సవాలు

జేఎన్ఎస్‌లో యువజనోత్సవాల్లో వాటర్‌తో నడిచే సైకిల్ ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లను తిలకిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. యువజనోత్సవమంటే యువతీ యువకుల శక్తి, సృజనాత్మకత, సామర్థ్యాన్ని వెలుగులోకి తెచ్చే విశిష్టమైన వేదిక అన్నారు. యువతలో సాహసం, ఆసక్తి దేశాన్ని మారుస్తుందన్నారు.

జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు తీసుకురావాలి

హనుమకొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు అవార్డులు తీసుకురావాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. జేఎన్ఎస్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి యువజనోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లాస్థాయిలో రాణించినట్లుగానే రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటాలన్నారు. సైన్స్‌మేళాను కలెక్టర్ సందర్శించి సైన్స్ సంబంధిత హనుమకొండ ప్రయోగ ప్రదర్శనల గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిట్లు

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. నూతన టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. సంగెం మండలం తీగరాజుపల్లికి చెందిన ఇనిగుర్తి వర్షిక్ వాటర్‌తో నడిచే బ్యాటరీ సైకిల్‌ను రూపొందించి అదరహో అనిపించాడు. రూ.20 వేలతో సైకిల్ తయారుచేసినట్లు తెలిపాడు. ఎగ్జిబిట్లు ప్రదర్శించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అవార్డు గ్రహీత గంగోజుల నరేశ్, యువజన కార్యాలయ సూపరింటెండెంట్ వై విజయశ్రీ, నలుబోలు సతీష్, బిన్నీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ, సెప్టెంబర్ 24: జిల్లావ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ఈ నెల 27తేదీలోగా యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం హనుమకొండ జిల్లా టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లా టూరిజం అధికారి ఎం.శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వంగర టూరిజం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హైస్కూల్ విద్యార్థుల నుంచి ఉన్నత విద్యా వరకు అన్ని విభాగాల్లో టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించా రు. జిల్లా టూరిజం శాఖ అధికారి ఎం శివాజీ మాట్లాడుతూ జిల్లాలో ఎకో టూరిజం, ఇతర ప్రాజెక్టులు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. టూరిజం క్లబ్‌లు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లునాయక్, కేంద్ర పురావస్తు శాఖ అధికారి మల్లేశం, విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్టీసీ మేనేజర్ ధరంసింగ్, టూరిజం డీఈ ఎం.ధనరాజ్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోపాల్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి భిక్షపతి, నీటి పారుదలశాఖ నుంచి రామ్మోహన్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు నమోదు

ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈఆర్ఓ నెట్ 2.0పై మంగళవారం కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. నూతన ఓటరు నమోదుపై వారం రోజులుగా చేపట్టిన ఇంటింటా సర్వే 90శాతానికి పైగా పూర్తయ్యిందన్నారు. ఈనెల 28 నాటికి ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటా సర్వే వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ పీ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్‌డీవోలు వెంకటేశ్, నారాయణ పాల్గొన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ విద్యాసంవత్సరానికి ఐదో దఫా అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సక్రు తెలిపారు. https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని, ఐదో దఫా వాక్-ఇన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్‌కు ఈనెల 23 నుంచి 28న ఉదయం 11 గంటల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రోజువారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సంబంధిత ఐటీఐలో సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. సీటు పొందనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వరంగల్ ఐటీఐలో..

వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో 5వ దఫా వాక్-ఇన్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్, ప్రిన్సిపాల్ ఎం.చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సీట్లలో అడ్మిషన్లకు ఈనెల 28వ తేదీ 11గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రోజువారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన ఐటీఐలో సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

దామగుండం అడవిని కాపాడుకుందాం

జూనియర్ కాలేజీ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న డీఎస్ఏ నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: దేశభద్రత పేరుతో ఇండియన్ నేవీ దామగుండం రిజర్వ్ అడవుల్లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని జూనియర్ కాలేజీ జంక్షన్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్(డీఎస్ఏ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్లు శ్రావణ్, గణేశ్ మాట్లాడుతూ మూడు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న దామగుండం అడవిలో వన్యప్రాణులు, ఔషధ మొక్కలతోపాటు కొన్ని లక్షల చెట్లు ఉన్నాయని, ఈ చెట్లను నరికేసి ఇండియన్ నేవీకి చెందిన లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతంలో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ఆ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు ఉపాధి కోల్పోతారని తెలిపారు. హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్, అనిల్, అభినయ్, శిరీష, చందన, కల్యాణి, జయరాం, అభిషేక్ పాల్గొన్నారు.

'రైతుబంధు ఇచ్చేది ఎప్పుడో.. ఎన్నికల హామీ ఏమైనట్టో..'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: రైతులకు పెట్టుబడి సాయం కోసం ఇచ్చే రైతుబంధు ఆచూకీ లేకుండాపోయిందని, ఖరీఫ్ పంట ముగింపు దశకు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయడంలేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు రైతు భరోసా పేరుతో రూ.15వేలు ఇస్తామని హామీలు ఇచ్చి, పంట కోతకు వచ్చినా ఇవ్వడంలేదని పేర్కొన్నారు. రైతుభరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తామని గొప్పలు చెబుతున్నా ప్రభుత్వం రూ.2లక్షలలోపు వారికి నిబంధనలతో మాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.2లక్షలు పైబడిన వారికి ఎప్పుడు చేస్తారో వెంటనే తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గంగపుత్ర సొసైటీ నడపడం అభినందనీయం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

న్యూశాయంపేట, సెప్టెంబర్ 24: గంగపుత్ర కులస్తులు దీర్ఘకాలంగా సొసైటీ నడపడం అభినందనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తారాగార్డెన్‌లో మంగళవారం గంగపుత్ర(బెస్త) 14వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గంగపుత్రుల కుటుంబ సభ్యుల పిల్లలు భవిష్యత్తులో అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సంఘం దోహదపడుతుందన్నారు. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డోలి రాజలింగం, సంఘం కార్యదర్శి పారిసెల్లి రాజేందర్, సంయుక్త కార్యదర్శి ఎలుగు వెంకటేశం, కోశాధికారి పాక రాంచందర్‌తో పాటు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా ఇమ్మడి పుల్లయ్య వ్యవహరించారు. సభ అధ్యక్షుడు జాల రాజలింగం అధ్యక్షత వహించగా పాక నీరస్వామి, సారిపల్లి రాజేందర్, ఎలుగు వెంకటేశ్వర్లు, సోక రాంచందర్, డైరెక్టర్లు జోలి మొగిలి, కె.సదానందం, రాజేశ్, ఇందస్, బయ్య అనిల్, ఎం.రామ్మూర్తి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★ We are Hiring PHARMACIST (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: 7337222096.
NTW-326335

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME

★I, Velpula Chandu Sai S/o Velpula Veera Swamy R/o 7-1-360/48, Padmakshi Colony, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.G. Declare that I changed my name from VELPULA CHANDU SAI to VELPULA PREM CHANDU.
NTW-000

CHANGE OF NAME

★I, MOHAMMED KHAYYUM, S/o. MOHAMMED SHAIK AHMEED, R/o. H.No.11-23-768, L.B. Nagar, Kamini Beedi Function Hall, Warangal - 506002, Telangana, India have changed my father name from AHMAD to MOHAMMED SHAIK AHMEED and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, MOHAMMED KHAJA KHAMRODDIN S/o MOHAMMED AHMED MOHIUDDIN, R/o H.No. 9-3-40, Charbowli, Girmajipet, Warangal City & District -506002, T.S., India have changed my name to MOHAMMED KHAJA KHAMRUDDIN and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, BILAL MOHIUDDIN S/o MOHAMMAD SULTAN MOHIUDDIN R/o H.No.13-3-16, Phatak Street, Matwada, Warangal - 506002, T.S., India have changed my name to MOHAMMED BILAL MOHIUDDIN and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బతుకమ్మ ఉత్సవాలకు తెలంగాణ తల్లి ముస్తాబు

తెలంగాణ తల్లి విగ్రహానికి పెయింటింగ్ సిబ్బంది

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 24: హనుమకొండలోని మర్కజీ స్కూల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం బతుకమ్మ ఉత్సవాలకు ముస్తాబవుతోంది. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ నాయకుడైన కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, జేఏసీ చైర్మన్ కోదండరాం, ఉద్యోగ సంఘాల నాయకుడు స్వామిగౌడ్, ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా 2010లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ హనుమకొండ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఏటా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందుకు తెలంగాణ తల్లి విగ్రహానికి రంగులు వేయిస్తూ ముస్తాబు చేస్తున్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజు ఇక్కడ పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ ఆడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తారని కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ తెలిపారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

ఆత్మకూరు, సెప్టెంబర్ 24: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా సహాయత కమిటీల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారానికి ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. పరకాల సీడీపీవో స్వాతి మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అడ్వకేట్ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల చట్టాల గురించి వివరించారు. ఏసీడీపీవో భాగ్యలక్ష్మి, ఆత్మకూరు సెక్టార్ సూపర్‌వైజర్ పద్మావతి, సీసీ శ్యామ్‌సన్, సర్వోదయ సభ్యులు కవిరాజ్, ఇందిర, కమ్యూనిటీ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి దామోదర్

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- హసన్‌పర్తిలో స్నేహ క్యాంటీన్ ప్రారంభం

స్నేహ క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య

హసన్‌పర్తి, సెప్టెంబర్ 24: మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇందిరా మహిళాశక్తి ద్వారా లబ్ధిపొంది జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో కావేరి గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న స్నేహ క్యాంటీన్‌ను కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా అభ్యున్నతికి పెద్ద పీట వేస్తూ 2024-25 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారితకు ప్రాధాన్యమిస్తూ వినూత్న పథకాలను ప్రతిపాదించి మహిళలకు వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకాలను రూపకల్పన చేసి 63లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చిందన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతోపాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక చిన్నతరహా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రిలీఫ్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ క్యాంటీన్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ట్రైనింగ్ సెంటర్ వద్ద స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులను సన్మానించి అవగాహన కల్పించారు. డీఆర్డీఏ పీడీ, ఎంపీడీవో ప్రవీన్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఏపీఎం ప్రభాకర్, అధికారులు, నాయకులు నర్సింహారెడ్డి, కనిపర్తి కిరణ్, పీ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సౌత్‌జోన్ బాక్సింగ్‌లో సంకీర్త్‌కు రజతం

రజత పతకంతో బాక్సర్ సంకీర్త్

కాజీపేట, సెప్టెంబర్ 24: కాజీపేట పట్టణానికి చెందిన సంకీర్త్ సౌత్ జోన్ బాక్సింగ్ పోటీల్లో రజతం సాధించాడు. డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న అతడు 75కిలోల విభాగంలో ఈ నెల 21 నుంచి 23 వరకు చెన్నైలో జరిగిన సౌత్ జోన్ సీబీఎస్ఈ స్కూల్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని రజతం గెలిచాడు. హర్యానాలో ఈ ఏడాది అక్టోబర్ 17 నుంచి 19 వరకు జరిగే స్కూల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రత్యేక బాక్సింగ్ కోచ్ సంజీవరావు, రైల్వే అధికారులు, బాక్సింగ్ జిల్లా అసోసియేషన్, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

సిద్ధేశ్వరాలయం వద్ద ఆదియోగి భారీ విగ్రహం

హనుమకొండ, సెప్టెంబర్ 24: హనుమకొండ పద్మాక్షికాలనీలోని చారిత్రక సిద్ధేశ్వర ఆలయం వెండికొండపై నూతనంగా 40 అడుగుల ఆదియోగి విగ్రహం ఏర్పాటు ముస్తాబవుతున్నట్లు ఆలయ అర్చకులు సిద్దేశుని రవికుమార్, సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ భారీ విగ్రహం భక్తులను ఆకట్టుకునేలా శివుడి జటాజూటం నుంచి నీరు శివలింగంపై పడేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసి భక్తులు పులకించి పోతారని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ఆదియోగి విగ్రహాన్ని దర్శించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

నేడు వాహనాల వేలం

పరకాల, సెప్టెంబర్ 24: పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను బుధవారం వేలం వేయనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పీ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అప్‌సెట్ ప్రైస్‌పై 50శాతం డిపాజిట్‌గా చెల్లించి వాహనాల వేలంలో పాల్గొనాలని సూచించారు.

తక్కువ ధరకు విద్యుత్ ఉపకరణాలు

హనుమకొండ, సెప్టెంబర్ 24: నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ అనుబంధ ఎనర్జీ ఎఫీషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) భాగస్వామ్యంతో నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలను తక్కువ ధరకు అందిస్తున్నట్లు హనుమకొండ ఎస్ఈ కే వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఈడీ, ఇన్వర్టర్ బల్బులు, ట్యూబ్‌లైట్లు, ఇండక్షన్ స్టవ్, 5స్టార్ బీఎల్‌డీసీ ఫ్యాన్లు, సూపర్ ఎఫీషియంట్ ఎయిర్ కండిషనర్లు తదితర విద్యుత్ ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారులు www.tgnpdcl.com వెబ్‌సైట్‌లో కొనుగోలు చేయవచ్చని, కొన్న వస్తువులను ఇంటికే డెలివరీ చేయనున్నట్లు తెలిపారు. ఈఈఎస్ఎల్ పేజీలోని క్యూ ఆర్ కోడ్‌ను కూడా స్కాన్ చేసి ఆర్